


# కపోతమూ - కావేషము

నెల్లూరి కేశవస్వామి

నగరంలోని పాతబస్తీలో రెండంతస్తుల మేడ అది. గేటు దాటితే పెద్ద అంగణం. ఎదురుగా ఎత్తైన అరుగుమీద వరండా. ఎడమవేపు పైకి వెళ్ళే మెట్లు పైన పెద్దహాలు. రెండు వేపులా గదులు కుడివేపు గది మేడ యజమాని అలీ మియా అంతరంగిక కొలువు కూటము.

గది విశాలంగా వుంది. గదినిండా సోఫా సెట్లూ, కుర్చీలూ వున్నాయి. ఒకవేపు గోడకు ఒకబల్లా, దానిమీద తెల్లని దుప్పటీ. గుండ్రటి దిండ్లూ వున్నాయి. దిండ్లనానుకుని, సుఖాసీనుడై వున్నాడు అలీమియా. గళ్ళలుంగీ కట్టుకున్నాడు మల్‌మల్ కుర్తా తొడుక్కున్నాడు. భుజాల మీదుగా కాశ్మీరు శాలువా కప్పుకున్నాడు. పొడుగాటి మనిషి, తెల్లని కోలమొహం, విశాలమైన ఫాలభాగం పైన వెనక్కి దువ్విన నల్లటి వెంట్రుకలు, అంగుళానికి మించని గడ్డం, బాగా చిన్నగా కత్తిరించిన మీసం. స్ఫురద్రూపి. చేతి వేళ్ళ మధ్య ఖరీదైన సిగార్ వెలుగుతోంది.

ఎదురుగా సోఫామీద కాళ్ళు ముడుచుకుని కూచుని వున్నాడు రాందాస్. తెల్లని లూజు పైజామా, సిల్కు లాల్చీ, దానిమీద నల్లని వేస్ట్ కోట్ తొడుకుని వున్నాడు. మెడకి మఫ్లర్ కింది నించి సన్నని బంగారు గొలుసు కనిపిస్తోంది. కండలు తేలి పహిల్వాన్‌లాగున్నాడు. చామన ఛాయ. గుండ్రని మొహం. నున్నగా గొరిగిన గడ్డం, మెలితిరిగిన మీసాలు. కళ్ళల్లో ఎర్రని జీరలు కుడిచేతిని చుట్టగాచుట్టి, చూపుడు వేలుకూ మధ్య వేలుకూ మధ్య సిగరెట్ ఇరికించి పొగ పీలుస్తున్నాడు.

ఇద్దరిమధ్య మేజావేసివుంది దానిమీద విస్కీ సీసా, సగం నిండిన గ్లాసూ, చిరుతిండ్ల ప్లేట్లూ వున్నాయి. వాటిపక్కనే ఒక టీకప్పు వుంది ఆష్ట్రే కూడా వుంది.

విస్కీగ్లాసు అందుకుంటూ అన్నాడు రాందాస్, "అలీభాయ్! నాకు చాలా ఆశ్చర్యంగా వుంది. పూర్వం నువ్వు ఒక్కడివే ఒక్క బాటిల్ ఖాళీ చేసేవాడివి. ఇవాళ నీ ముందర కూచుని నేను మద్యం సేవిస్తోంటే నువ్వు కేవలం టీ తాగుతున్నావు ఎంతమార్పు!

అలీమియా చిన్నగా నవ్వాడు. ఇందులో ఆశ్చర్యపడాల్సింది ఏముంది రామూభాయ్? ఇప్పుడు నేను నాయకుణ్ణి కదా? మా మతాచారాలు తు.చ. తప్పకుండా పాటించాలి కదా? ఇప్పుడు నేను విధిగా అయిదు పూటలూ నమాజ్ చదువుతున్నాను. అందులో కనీసం ఒకసారైనా మసీద్‌లో నలుగురితో బాటు చదువుతాను. శుక్రవారాలు మధ్యాహ్నం తప్పకుండా మక్కామసీద్ కెళ్ళి నమాజ్ చదువుతాను, ఆ తర్వాత మా వాళ్ళకు హితబోధలు కూడా చేస్తూంటాను. మా మతంలో మద్యపానం నిషిద్ధం కదా? అందుకే మానేశాను"

"మరి నాకు సర్వ్ చేయటం తప్పు కాదా?"

కాదు! అది అతిథి సత్కారం అతిథుల కోసం ఏదైనా చెయ్యొచ్చని ఆదేశిస్తుంది మా మతం"

"భేష్! బావుంది" అంటూ గ్లాస్ఎత్తి ఒక్క గుటక వేసి, ప్లేటులోంచి ఒక భీమా వుండతీసి నోట్లో వేసుకుని అన్నాడు రాందాస్ "థాంక్ గాడ్! మా మతంలో ఈ నిషేధం లేదు మా దేవతలే పుష్కలంగా సోమరసం సేవించేవాళ్ళట. ...కాని, నువ్వన్నదీ నిజమే భాయ్! నాలోనూ ఎన్నో మార్పులు వచ్చాయి, ప్రతి శనివారం ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్తున్నాను, ఏకాదశికీ అమావాస్యకూ తేడా తెలియని నేను ఇప్పుడు ఉపవాసాలు ఉంటున్నాను. సత్యనారాయణ వ్రతాలు జరిపిస్తున్నాను, పండగలకు గుళ్ళలో పూజలు చేయిస్తున్నాను ఉత్సవాలూ, ఊరేగింపులూ ఏర్పాటు చేస్తున్నాను ఈసారి గణేష్ చవితికి వీధివీధినా భారీ ఎత్తున విగ్రహ స్థాపన చేయించాలనుకుంటున్నాను"

"చెయ్యాలి రామూ! అవన్నీ చేయిస్తేగాని మన నాయకత్వం చెక్కు చెదరకుండా నిలవదు. అదిసరే, ప్రస్తుతానికొద్దాం. నేను చెప్పంపించిన విషయం ఏమాలోచించావ్?"

"నేను రెడీ, నేనూ అదే ఆలోచిస్తూన్నాను. అంతలో నీ ఆదేశం అందింది. ఇక్కడ అల్లర్లు జరిగి రెండేళ్ళు కావస్తోంది. మళ్ళీ ఒకసారి జరగాలి అప్పుడే గాని మన పరపతి ప్రతిష్ఠా నిలిచి వుండవు ఎలక్షన్లు వస్తున్నాయి ఈసారి పట్నంలోని సీట్లు కొన్నిటికి మనమే వారసులం కావాలి. సగం మీకూ, సగం మాకూ. మరోపార్టీకి ఒక్క సీటుకూడా దక్కొద్దు"

"కరెక్ట్ నా మనసులోని మాట అన్నావు. ఈసారి ఇక్కడేకాదు. కొన్నికొన్ని జిల్లాల్లో కూడా విస్తరించాలని అనుకుంటున్నాం"

"తప్పకుండా మా దళగం ఎక్కడుంటే అక్కడ కాలుపెట్టండి మాకూ వున్నాయి ఎన్నో స్థావరాలు చెదురు మదురుగా వాటిని రాష్ట్రవ్యాప్తంగా విజృంభింపచెయ్యాలని మా ఆశయం. మరి అల్లర్ల మాటేమిటి?"

"తప్పకుండా జరగాలి. కాని ఎప్పుడా అన్నదే ప్రశ్న"

"ఎప్పుడేమిటి ఎలక్షన్లకంటే ముందే జరగాలి. అప్పుడే అవి మనకు ఉపకరిస్తాయి"

"అవుననుకో కాని నాకు భయం"

కవి భార్య కెవ్వున కేకవేసి, దిగునలేచి, చిన్న పాపను చంకనవేసుకుని, భర్తవైపు భయం భయంగా చూసింది. పెద్ద పిల్లలు రాగాలుతీస్తూ ఒక్క ఉదుటున తల్లిని వాటేసుకున్నారు. నిశ్చేష్టగా నిలుచుండిపోయారు కవి.

"భయమా? ఏమిటది?"

"తీరా ఎలక్షన్లముందు, ఇక్కడ మతకలహాలు మొదలై కర్ఫ్యూ విధిస్తే, ఎలక్షన్లే ప్రస్తుతానికి రద్దు చెయ్యొచ్చు అప్పుడు మన ప్లానంతా తల్లక్రిందులవుతుంది".

రాందాస్ ఆలోచన్లో పడ్డాడు "అవునుకదూ? ఆ ప్రమాదం కూడా వుంది...మరిప్పుడేం చేద్దామంటావ్?"

"ఏముందీ, మన ప్రచారం ముమ్మరంగా సాగించాలి. ఒహర్నొహరం బాగా తిట్టుకోవాలి ప్రభుత్వంమీద పక్షపాతం ఆరోపించి దుయ్యబట్టాలి. ప్రజల్ని రెచ్చగొట్టాలి...కాని ఎన్నికలయ్యేదాకా మాత్రం అల్లర్లు ఆరంభం కాకుండా చూసుకోవాలి".

"అది సాధ్యమా?"

"ఎందుక్కాదూ? మన చేతుల్లో వున్న గూండాలని అదుపులో పెట్టుకుంటే చాలు".

"అంటే అల్లర్లు అక్కర్లేదంటావు"

"అహఁ, అలా అన్లేదు. అలజరగాలి. కాని ఇప్పుడు కాదు వోటింగు అయిపోయిన వెంటనే మొదలెట్టాలి అప్పుడు మన రెండు లక్ష్యాలూ నెరవేరుతాయి. ఏం, ఎలా వుంది?"

"భేష్! బావుంది...అయితే భాయ్! ఈసారి అల్లర్లలో కొందర్ని హతమార్చక తప్పదు".

"ఎవర్ని?"

"అదే, ఆ జాతీయ వాదులూ, అభ్యుదయ వాదులూ అంటూ విర్రవీగుతూంటారే, వాళ్ళల్లో కొందరు మన మత ప్రచారానికి అడ్డుగోడలుగా నిలబడ్డారు. వాళ్ళని పునాదుల్తో పెకిలించి పారెయ్యాలి".

"ఎవరెవరో నిర్ధారణ చేశావా?"

"ఓ, ఇదిగో ఒక జాబితా తయారుచేశాను". అంటూ లాల్చీ జేబులోంచి ఒక కాగితం తీశాడు రాందాస్,

"ఏదీ, చూడనీ" అంటూ అలీమియా కాగితం అందుకుని పరిశీలించాడు ఒకచోటికి రాగానే చప్పున ఆగి, సంభ్రమాశ్చర్యాలతో రాందాస్‌ని చూశాడు. "అరే, ఈ పేరుకూడా ఎక్కించావే? వీడు మా జాబితాలో వుండాల్సిన వాడు" అన్నాడు.

"ఎవరదీ?" అంటూ రాందాస్ ముందుకు వంగి, 'ఓ వాడా?... వాడు మీ మతస్థుడనుకుంటున్నావా?' అన్నాడు.

"కాడా?"

"కాడనే మావాళ్ళంటున్నారు. మతం మార్చుకున్నాట్ట అందుకే మావాళ్ళకు మహామంట"


"అదేవిటో నాకు తెలీదు కాని ప్రస్తుతం మా మతస్థునిగానే చలామణి అవుతున్నాడు. కాని మతానికే ఎసరుపెడుతున్నాడు. వేలెడంత లేడు ఎలుగెత్తి కారుకూతలు కూస్తున్నాడు వాడంటే మా వాళ్ళకూమంటే"

"ఇకనేం, వాణ్ణి మట్టుపెట్టాల్సిందే"

"కాని మత విషయంలో కొంత జాగ్రత్త పడాలి మీవాళ్ళో మా వాళ్ళో తెలియకూడదు"

"అదెట్లా సాధ్యం"

ఒక విషపు నవ్వు విసిరాడు '...కొన్ని



కులాలున్నాయి. వాళ్ళలో మీ వాళ్ళూ వుంటారు. మా వాళ్ళూ ఉంటారు. ఉదాహరణకి మెహతర్లు, అంటే పాకీవాళ్ళు. అలాగే మాంసం అమ్మే కటిక వాళ్లు. వీళ్ళల్లోంచి కొందరు గూండాలను ఏరి ఒక మిక్స్‌డ్ ముఠా తయారుచేసి, వాడి ఇంటి మీద దాడి జరిపించాలి"

"గుడ్! హోథ్‌మిలావ్ యార్!" అంటూ కరచలనం చేసి, గ్లాసులోదంతా ఒక్క గుక్కలో తాగేసి, ఖీమావుండలు నోట్లో వేసుకుని. 'ఇక వస్తాబాయ్! పొద్దుపోయింది. మళ్లీ కలుసుకుందాం అన్నాడు రాందాస్.

"వొద్దు. మళ్లీ కలుసుకోవద్దు. తక్కిన విషయాలన్నీ మన అనుచరులద్వారానే రహస్యంగా సంప్రతించుకోవాలి"

"సరే, అలాగే కానీ. వస్తా" అంటూ లేచాడు రాందాస్. కిందిదాకా వెళ్ళి సాగనంపాడు అలీమియా.

* * *

పాత బస్తీలో కర్ఫ్యూ విధించి మూడు రోజులైంది. అంతటా నిశ్శబ్దం - స్మశానవాటిక నిశ్శబ్దం.

సాయంత్రం ఆరు కావస్తోంది మసక మసక చీకట్లు కమ్ముతూన్నాయి.

ఈజీ చేర్లో వంగి, చూరుకేసి తదేకంగా చూస్తున్నాడు కవి. వొళ్లో రైటింగ్‌పాడ్ వుంది. చేతి వేళ్ళలో కలం వుంది దీర్ఘాలోచనల్లో మునిగి వున్నాడు.

కొంతదూరాన, బల్లపైన కూచుని పుస్తక పఠనంలో మునిగి వుంది కవి భార్య. ప్రక్కనే చిన్న పాప ఆడుకుంటోంది. మరో ప్రక్కన పెద్ద పాపా, బాబూ చేతిబొమ్మల పుస్తకాలు పట్టుకుని కూచుని వున్నారు.

ఇంతలో ఫోను మ్రోగింది.

బాబు చేతిలోని పుస్తకాన్ని గిరాటువేసి పరుగెత్తుకెళ్ళి, ఫోను ఎత్తాడు. 'హల్లో...హల్లో... ఆఁ, వున్నారండీ. డాడీ! మీకు ఫోను", అన్నాడు

కవి తేరుకున్నాడు. మెల్లగా దృష్టిని ఫోనుకేసి తిప్పి, వొళ్లోని పాడ్‌ని ప్రక్కనపెట్టి, నెమ్మదిగా వెళ్ళి ఫోనందుకున్నాడు.

"హలో! ...కవీ హియర్"

"హల్లో కవీ!... నేను...స్నేహశీలిని"

కవి మొహం విప్పారింది. "హలో స్నేహశీలీ! నువ్వా?... బావున్నావా?"

"నాకేం! నేను బాగానే వున్నాను. నీ సంగతి చెప్పు"

కవి మొహాన ఉదాసీనత అలుముకుంది. కొంచెం ఆగి, హీన స్వరంలో అన్నాడు 'ఇంకా బ్రతికే వున్నాను'

కవి భార్య చప్పున తలెత్తి. భర్తను తీక్షణంగా చూసి, దృష్టి మరల్చుకుంది.

"అదేఁవిటి కవీ? అలా అంటావు? నీలో ఎన్నడూ నిస్పృహ కనిపించలేదే"

"ఏఁ చెప్పను బ్రదర్! ఖైదీగా పడి వున్నాను. మూడు రోజుల్నుంచీ ఇల్లు కదల్లేదు పిచ్చెత్తినట్లుగా వుంది"

"అదేఁవిటి? ఈ మతకలహాలూ, కర్ఫ్యూలూ ప్రతి రెండో ఏటా, మూడో ఏటా వస్తూన్నవేగా? ఈ పాటికి నువ్వు అలవాటు పడి వుండాలే?"

"...నీకు ఎగతాళిగా వుందా బ్రదర్?"

"ఎగతాళికాదు కవీ! జాలి...నువ్వంటే జాలి వేస్తోంది... నేను ఎన్నిసార్లు చెప్పలేదు. నది దాటి ఇటు వచ్చెయ్యవయ్యా అని? నువ్వు విన్నావూ?"

"నీకూ నేను చెప్పే వుంటాను. నా ఉద్యోగం ఇక్కడ, నా భార్య ఉద్యోగం ఇక్కడ, నా పిల్లల బళ్ళు ఇక్కడ, నా స్వంత ఇల్లు ఇక్కడ, మాకు వున్న నలుగురు బంధువులూ ఇక్కడే వుంటారు. మరి ఇవన్నీ వదిలేసి అక్కడికెక్కడికో ఎలా రాను?"

"మరైతే భయమెందుకూ?"

"భయమా?... భయమనేది నా నిఘంటువులోనే లేదు. గీతలో శ్రీకృష్ణ భగవానుదేమన్నాడు? 'దేహనోస్మిన్ యథాదేహే కామారం, యవ్వనం, జరాతథా దేహాంతరాప్తి"

"ఆగు ఆగు. నాకు సంస్కృతం రాదు తెలుగులోనే చెప్పు దాని అర్థం"

"పుట్టి పెరిగిన మానవుడు గిట్టక మానడు. అందుకు ధీరులు వగవరు"... ఖురాన్‌లో అల్లా ఏమన్నాడు? 'అలజ్జీన్ ఠాల్ లహమున్నాన్ ఇన్నుల్ నాస్..."

"అదిగో మళ్ళినీ. నాకు అరబ్బీ అంతకన్నా తెలీదుబాబూ"

"సరే, సరే, తెలుగులో చెబుతాను. 'నిన్న



## ఎంతయింది?

"మీ గర్ల్‌ఫ్రెండ్‌తో కలిసి ఎక్కడికెళ్ళావు?" అడిగాడు సుధాకర్ సురేష్‌ని

"వికారుకని బయలుదేరా. దార్లో హోటల్‌కెళ్ళాం. ఆ తరువాత సినిమా చూశాం" చెప్పాడు సురేష్.

"ఇంకేం...బానే వదిలిందన్న మాట ఎంతయిందేమిటి?" అడిగాడు సుధాకర్

"నలభయి"


"అంతేనా?"

"ఆ అమ్మాయి దగ్గర అంతే వుంది మరి..."

—ఎస్. సుధాకరరావు (సికింద్రాబాద్)

(పోటీలో సాధారణప్రచురణకు స్వీకరించినజోకు)

ఫ్లయింగ్ స్క్వాడ్ —బ్నిం+శేష్





## భయం ?

"మీ నాన్నారు నీ మాట కాదనరుకదా! మన ప్రేమ విషయంచెప్పి పెళ్ళికి ఒప్పించ కూడదూ!" అడిగాడు శివరావు

"చెప్పొచ్చు; కానీ సరే అంటారేమోనని భయపడుతున్నా..." అంది శివరంజని.

—వి కృష్ణవేణి (చిత్తూరు)

(పోటీలో సాధారణప్రచురణకు స్వీకరించినజోకు)

చుట్టుముట్టే దుష్టశక్తులకు భయపడకు. నీలో భగవంతుడు నిలిచి వున్నంతవరకూ నీకేభయమూ లేదు'... బైబిల్లో..."

"చాలు చాలు. ఇంకా కొటేషన్స్ చాలు... నిజంగా కవి నువ్వు మత గ్రంథాలు కూడా చదువుతావని నాకు తెలీదు సుమా. నీకు మత మంటే గిట్టదేమో అనుకున్నాను"

"పొరపాటు. నేను మతద్వేషిని కాను. నేను మత గ్రంథాలని మదించి తెలుసుకున్న సత్యమేమిటంటే అన్ని మతాలూ ఒకే సూత్రాన్ని, అంటే మానవత్వాన్ని బోధిస్తాయి. కాని అదే ఇప్పుడు లోపిస్తోంది. అదే నా బాధ"

"పోనీలే, ఎవరూ బాధపడి మాత్రం ఏంచెయ్యగలరు? ఈ మతోన్మాదాన్ని తగ్గించలేరు...ఆఁ ఈ మూడు రోజులూ ఇంట్లోనే వున్నావు కదా. ఏవైనా కొత్తవి రాశావా?"

"హుఁ, ఏం రాయను? గుండెలో మంటలు రేగుతుంటేఏం రాయను?... అయినా, ఒకొత్త గేయం మొదలెట్టాను"

"నిజంగానా?... ఏదీ, వినిపించు"

"ఉహుఁ. ఇంకా పూర్తికాలేదు. నాలుగు చరణాలే రాశాను"

"పోనీ. అవే వినిపించూ...

కవి ఓ మాటు కిందపడివున్న పాడ్‌కేసి చూశాడు. కళ్ళు మూసుకుని, కొంచెంసేపు ఆలోచించి అందుకున్నాడు.

"వసంతం వెల్లి విరిసింది..."

"ఊఁ. 'వసంతం వెల్లి విరిసింది"

"...కాని కోయిల కంఠంలో జీర.ఎందుకో"

"వహ్వా! వహ్వా! 'వసంతం విరిసింది, కాని కోయిల కంఠంలో జీర ఎందుకో?' భలే బావుంది ఇంకా!"

"మానవుడు పురోగమిస్తున్నాడు..."

"'మానవుడు పురోగమిస్తున్నాడు' ఊఁ"

"కాని, మానవత్వం కుంటుపడుతోంది ఎందుకో?"...

"భలేభలే!... ఇంకా...?"

"ఇంకా రాయలేదు. అదే ఆలోచిస్తోంటేనే ఫోనొచ్చింది"

"అదే వూపులో రాసేయ్... పూర్తి కాగానే నాకు వినిపిస్తావు కదూ?"

"తప్పకుండా"

"ఇహ వుంటాను. గుడ్‌బై"

"గుడ్‌నైట్. థాంక్స్ ఫర్‌ది కాల్"

ఫోన్ పెట్టేసి కవి వెనక్కు తిరిగాడో లేదో బైట పెద్ద అలజడి వినిపించింది. మాటలు వినిపించాయి

"ఇదే నా ఇల్లు? ... ఇదే, ఇదే... ఊఁ చూస్తారే తలుపులు బద్దలుకొట్టండి...కొట్టండి."

తలుపుమీద గునపంతో గుద్దిన శబ్దాలు వినిపించాయి

కవి భార్య కెవ్వున కేకవేసి, దిగ్గునలేచి, చిన్న పాపను చంకనవేసుకుని, భరవేపు భయం భయంగా చూసింది. పెద్ద పిల్లలు రాగాలుతీస్తూ ఒక్క ఉదుటున తల్లిని వాటేసుకున్నారు. నిశ్చేష్టగా నిలుచుండిపోయారు కవి.

కొద్దిసేపట్లో, తలుపులు బద్దలై పడిపోయాయి.

కవి భార్యా పిల్లలూ పెద్దపెట్టున ఏడుస్తూ వంటింట్లోకి పరుగుతీశారు.

ఒక్కుమ్మడిగా పదిమంది గదిలోకి తోసుకు వచ్చారు. మొహాలకు దట్టీలు కట్టి వున్నాయి. చేతుల్లో కత్తులూ, కటార్లూ, గునపాలూ వున్నాయి.

"ఎవరు?... ఎవరు మీరంతా?", అంటూ అయోమయంగా చూస్తూ నిలుచున్నాడు కవి.

"వీడేనా?... వీడే, వీడే...ఊఁ, చంపండి, నరకండి"

అన్నదే తడవుగా, నలుగురు మీద పడ్డారు. ఎదలోనూ, వెన్నులోనూ పొడిచారు. కుప్పగా కూలిపోయాడు కవి.

అది చూసిన కవి భార్య ఎలుగెత్తి ఏడుస్తూ పరుగెత్తుకొచ్చింది. వెనువెంటనే పిల్లలూవచ్చారు.

హంతకులు వాళ్ళపైకి లంఘించారు. నిరాక్షిణ్యంగా అబలఅన్న, పసిపాపలన్న కనికరమైనా లేకుండా పొడిచారు, నరికారు...ఆర్తనాదాలు మిన్నుముట్టాయి

ఇంతలో దూరాన విజిల్స్ వినిపించాయి.

"పదండి, పదండి, పోలీస్...పోలీస్..." అంటూ పరుగుపరుగున అందరూ పారిపోయారు.

అయిదు నిమిషాల్లో అంతా అయిపోయింది.


* * *

అది సంతాపసభ. మతోన్మాదానికి ఆహుతి అయిన కవికీ, కవి కుటుంబానికి శ్రద్ధాంజలి ఘటించటానికి అభ్యుదయ వాదు లేర్పాటు చేసిన సభ ఎందరెందరో కవులూ, రచయితలూ హాజరైనారు. వారిలో తెలుగు కవులూ, ఉర్దూకవులూ వున్నారు. హిందువులూ, ముస్లింలూ వున్నారు. పురుషులూ, స్త్రీలూ వున్నారు. ఒక్కొక్కరే మాట్లాడారు...

"ఈ హత్యాప్రయత్నం జరిగింది కవిమీద కాదు, కవి కలం మీద. కాని కలం చావదు ఆ కలం సృష్టించిన అక్షరాలు అక్షయంగా నిలిచే వుంటాయి"

"కవినీ, కవి కుటుంబాన్ని హతమార్చిన

తిట్టుకోదానికి! -పండరినాథ్



దుండగులెవరో తెలీదు కాని వాళ్ళను నిందించి లాభంలేదు వాళ్ళ వెనకాల వున్న దుష్టశక్తుల్ని నశిస్తే గాని ఈ దుండగాలు ఆగవు"

విచారకరమైన విషయమేమిటంటే మతం పేరిట జరుగుతోంది ఈ దమనకాండ ఎంత శోచనీయం! మతం చెబుతుందా ఇలా తోటి మానవుల్ని హతమార్చమని? మహాకవి డాక్టర్ ఎక్బాల్ అన్లేదూ. 'మజ్హబ్ నహీసి ఖాతా ఆపస్ మె బైర్ రఖ్నా' అంటే 'మతం పరస్పర వైరాన్ని బోధించదు' అని?"

"అయ్యో పాపం! ఆ క్రూర కవిని పొట్టనపెట్టుకున్నారు దుర్మార్గులు. వాళ్ళ రక్త దాహానికి కవులే కావలసి వుంటే మాబోటి వృద్ధకవులం సిద్ధంగా వున్నామే. మమ్మల్నెందుకు చంపరు? నా మెళ్లో ఒక కార్డుబోర్డు తగిలించుకుని వాళ్ళ ముందుకు వెళ్లాలని వుంది 'నన్ను చంపండి మీ రక్తదాహం తీర్చుకోండి' అంటూ"

ఆ తర్వాత కొందరు కవులు కీర్తిశేషుడైన కవికి శ్రద్ధాంజలి అర్పిస్తూ, కవితా కుసుమాలు విరజల్లారు.

ఆఖరికి ఒక అనామకుడులేచి ఇలాఅన్నాడు "మరణించిన యువకవితో నాకు పరిచయంలేదు. ఎప్పుడూ చూడనుకూడాలేదు. కేవలం విన్నాను, చదివాను. ఆ అర్థాంతర చాలంటే, నామాటలు కూడా గెండు వినండి... నాకంటే ముందు ఎందరెందరో మహానుభావులు, ఎన్నెన్నో విషయాలు చెప్పారు కాని నా అనుమానాలు నాలోనే వుండిపోయాయి ఈ దుండగుల వెనకాల దుష్టశక్తులు వున్నాయన్నారు కాని అవేమి స్పష్టీకరించలేదు వాటిని నశింపచెయ్యాలన్నారు. కాని ఎలానో తేల్చి చెప్పలేదు 'మతాలు మంచివే, అవివైరాన్ని బోధించవు'అన్నారు. మహాకవి ఎక్బాల్‌ను కోట్ చేశారు మజ్హబ్ నహీ సిఖాతా ఆపస్ మె బైర్ రఖ్నా మిత్రులారా! నా దృష్టిలో అది శుద్ధ అబద్ధం ఆ చరణం రాసినప్పుడు ఎక్బాల్ మస్తిష్కంలో ఏ మతాలు వున్నాయో. అవి పెద్దపెద్ద మత గ్రంథాల్లో ఎక్కడో దాక్కుని వుండివుంటాయి. కాని. యదార్థ జీవితంలో, మన కళ్ళెదట విచ్చలవిడిగా విహరిస్తోన్న మతాలు, మనుషుల్లో పరస్పరవైరాన్ని వైషమ్యాన్నే పెంచుతాయి మానవుల్ని ముక్కలు ముక్కలుగా ఖండిస్తాయి హిందువులూ. ముస్లింలూ క్రిష్టియన్లూ, సిక్కులూ పార్శీలూ. బ్రాహ్మలూ. శూద్రులూ, హరిజనులూ షియాలూ. సున్నీలూ. రెడ్లూ. కమ్మలూ అన్ని వర్గాలు వర్గాలుగా విభజిస్తాయి. ఒకరి గొంతుల్ని ఒకరు కొయ్యటానికి ఉద్రిక్తుల్ని చేస్తాయి. కాబట్టి నాయనలారా! ఇందాక మీరు చెప్పారే దుష్టశక్తులు అని, అవి మరేవో కావు కేవలం ఈ మతాలే, మతబాధలే... అయితే, ఈదుష్టశక్తుల్ని పెంచి పెద్దచేసే మూలక్షేత్రం ఒకటుంది. దాన్ని మనం ప్రజాస్వామ్య వ్యవస్థ అంటాము. దాని భాగంగా చలామణి అవుతోన్న సెక్యూలరిజానికి ఇచ్చిన నిర్వచనం మతాల విచ్చలవిడితనం... కాబట్టి, సోదరసోదరీమణులారా! మీరు నాతో ఏకీభవించినా, లేకపోయినా నేను చెప్పేదిఒక్కటే, మనదేశంలో ఈ ప్రజాస్వామ్యమనే వ్యవస్థవున్నన్నాళ్ళూ, దాన్ని అంటిపెట్టుకునివున్న సెక్యూలరిజం పేరిట మతాలు విశృంఖలంగా వీరవిహారం చేస్తూన్నన్నాళ్ళూ మతోన్మాదం వర్ధిల్లుతూనే వుంటుంది, మతకలహాలు సాగుతూనే వుంటాయి. కవులూ, అభ్యుదయవాదులూ దారుణంగా చంపబడుతూనే వుంటారు... మరి మనం?... మనం ఇలాగే అప్పుడప్పుడు సంతాప సభలు జరుపుతూనే వుంటాము, నపుంసక తీర్మానాలు ఆమోదిస్తూనే వుంటాము...

*

అంకితం

కావేషం కాటేసిన కవి కపోతం 'గులాం యాసీన్'కు.


# శాశ్వత నివారణ ఆయుర్వేదంలో

1. నెలలు పూర్తి కాకమునుపే గర్భస్రావము అగుట. ప్రసవించిన కొలది దినములకే శిశువు మరణించుట,
2. చాలా కాలమునుండి బాధించు బహిష్టులో రక్తస్రావమునకు,
3. మలము, నోరు ద్వారా రక్తము పడుట,
4. బహిష్టులో కడుపునొప్పి వల్ల సంతానము లేకపోవుట,
5. పుత్ర సంతానమునకు,

మధ్యనపుంసకత్వము, వీర్యమునందు జీవకణములు తక్కువగా యుండుట, తలనొప్పులు, అన్నిరకములవాంతులు, మొలలు, వ్యాధులకు శాశ్వత నివారణ చేయబడును.

రు. 5/-లతో సంప్రదించవలెను.

పోస్టుద్వారా చికిత్స కలదు.

ఇట్లు
డాక్టరు వి. వేణుగోపాల్
బి.కాం. ఆర్.యం.పి. వైద్య విద్వాన్
శ్రీ ధన్వంతరి ఆయుర్వేద వైద్యశాల,
28/249, రామేశ్వరము,
ప్రొద్దుటూరు-516360 (సిఎ-4155)

నూతనయవ్వనం పొందండి
సంతానవంతులు కండి. చర్మవ్యాధుల
నుండి విముక్తులు కండి.



హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత. శీఘ్రస్ఖలనము అంగము చిన్నదగుట, అవసర కాలమందు అసంతృప్తి. సంతానములేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుతచికిత్స పోస్టుద్వారా చికిత్స కలదు.

క్యాంపులు: ప్రతి ఆదివారం భీమవరం. షణ్ముఖలాడ్జి నందు ఉ॥ 9 గం॥నుండి సా॥ 6-30గం॥ వరకు ప్రతినెల 1, మరియు 16, తేదీలలో "రాజమండ్రి" హోటల్ అప్సర లో మధ్యాహ్నం 12 గం॥ నుండి రాత్రి 9గం॥ వరకు.

డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేద బిషక్, సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ-521 301
ఫోన్స్: 522 అండ్ 540